నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 26, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ సంబురాలు



ఖమ్మం, (సూర్య బ్యూరో): ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హెూళీ సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు ఆటాపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు.

2లో...

# ప్రజల జీవితాలు రంగులమయం కావాలి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : సకల జనుల జీవితాలు రంగుల మయమై వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి పట్టణంలో పలు వ్యాపారాలు నిర్వహిస్తూన్న రాజస్థాన్ నవ యువ మండలి అధ్వర్యంలో మెట్ట ఆంజనేయ స్వామి గుడి వద్ద ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాగమయి దయానందులు ముఖ్య అతిథులుగా విచ్చేసి మార్వాడీలు కుటుంబాలతో సందడి చేశారు.

హెూలీ సంబరాల్లో ఎమ్మెల్యే రాగమయి దయానందులు

మార్వాడి సాంప్రదాయ దుస్తుల్లో ఎమ్మెల్యే దంపతులు







# ఖమ్మంలో ఘనంగా హెూలీ సంబరాలు



## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు కిషన్ రెడ్డి, విద్యాసాగర్ రావు అభినందనలు





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించిన తాండ్ర వినోద్ రావు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నీ సోమవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వినోద్ రావు ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

2వ పేజీలో...

# పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా హెూలీ వేడుకలు













ఖమ్మం, (సూర్య బ్యూరో): పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమక్షంలో పోలీసు సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు. పోలీస్ బ్యాండ్ చప్పుళ్లతో హెడ్ క్వార్టర్స్ దద్దరిల్లిపోయింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదుట ఉన్న కవాతు మైదానంగా అధికారులు, సిబ్బంది కలిసి నృత్యాలు చేశారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,.అప్పలనాయుడు, సిఐలు రమేష్, శ్రీహరి, ఇతర అధికారులు చేతులు కలిపి ఉత్సాహంగా సందడి చేశారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ సంబురాలు

మొదటి పేజీ తరువాయి



హెూలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, సాంప్రదాయబద్ధంగా, రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం ఇంద్రధనుస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలని వారు తెలిపారు.

## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు కిషన్ రెడ్డి, విద్యాసాగర్ రావు అభినందనలు

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందనీ, ఖమ్మంలో ఘన విజయంతో ఆయనను మరింత బలోపేతం చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. నడ్డా, కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణాలో బీజేపీ ఎవరూ ఊహించని ఫలితాలు సాధిస్తుందని దృఢంగా నమ్ముతున్నట్లు వినోద్ రావు తెలిపారు. ప్రజలకు విస్తృత సేవ చేసేలా తనకు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ గవర్నర్ సీ హెచ్ విద్యాసాగర్ రావు ని కూడా వినోద్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజాసేవలో నిమగ్నమైన వినోద్ రావు ఖమ్మం బరిలో ఘన విజయం సాధిస్తారన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

### వినోద్ రావు విజయం కోసం కృషి చేస్తాం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా

పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన వినోద్ రావు ఘన విజయం కోసం యావత్ బీజేపీ యంత్రాంగం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. “తెల్ల కాగితం లాంటి స్వచ్ఛమైన వ్యక్తిత్వం గల వినోద్ రావు ని అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఆనందంగా ఉంది. వారి విజయం కోసం అందరం కలసికట్టుగా కృషి చేస్తాం. అయన ఖమ్మంలో విజయం సాధిస్తారన్న నమ్మకం మాకుంది,” అని అయన పార్టీ కార్యాలయంలో హెూలీ సంబరాల్లో పాల్గొన్న సందర్భంగా తెలిపారు

## ప్రజల జీవితాలు రంగులమయం కావాలి

మొదటి పేజీ తరువాయి

మార్వాడి కుటుంబాలు రంగులను చల్లుకుంటూ ఆడా మగ విడివిడిగా రాజస్థానీ నృత్యాలు వేస్తూ ఆటపాటలతో ఆనందంగా హెూలీ రంగుల సంబరాలలో మునికి తేలారు. మార్వడి హెూలీ సంబరాలకు సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులకు రాజస్థానీలు రంగులతో స్వాగతం పలికి రాజస్థానీ సంప్రదాయరీతిలో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు మర్వాడిలతో కలిసి నృత్యం చేసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దంపతులు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ వరపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

### బారీ అన్నదానం, స్వామి వారికి అభిషేకములు







**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (25) :** పట్టణంలో అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా రాధాకృష్ణ నాయర్ గురు స్వామి వారి ఆధ్వర్యంలోకనకగిరి శివాలయం నందు ఎస్సై షేక్ షాకీర్, అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ అయ్యప్ప భక్త బృందం, ల చేతుల మీదుగాసుమారుగా 4 వేల మంది కి అన్నదాన కార్యక్రమాన్ని వారు ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా రాధాకృష్ణ నాయర్ గురు స్వామి చేతుల మీదుగా అభిషేకములు నిర్వహించడం జరిగిందని, కాటేపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ ,మల్లాది బసవయ్య ,ఎనుముల సత్యం, అప్పలనాయుడు ,సాయి ,శ్రీను, బొలగాని శ్రీనివాస్, పౌండ్రీ వెంకట్ ,లింగాల బాబు, కల్లూరు అయ్యప్ప భక్తబృందం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేం బ్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రారంభించిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి






**ఖమ్మం (సూర్య బ్యూరో)** హైదరాబాద్ లోని బాచుపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు.

## రెండు వర్గాల యువత వీరంగం..!

*బైక్ ను కారు తగిలిందని వివాదం*

*పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ*



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ లో రెండు వర్గాల యువత వీరంగం సృష్టించారు. బైక్ ను కారు తగిలిందని రెండు వర్గాల వారు ఘర్షణ కు దిగారు. ఆరుపులు,కేకలు, తోపులాటల మధ్య వివాదం తారా స్థాయి కి చేరింది. ఒక దశలో కొట్టుకునే పరిస్థితి కి చేరటంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మండల కేంద్రంలోని ఓ దుకాణం వద్ద ఉన్న బైక్ ను కూసుమంచి నుంచి వచ్చిన సూర్యాపేట కు చెందిన కారు తగిలిందని కారులో ఉన్న వారితో బైక్ బాధితులు వాదన కు దిగారు. దీంతో ఇరువర్గాల వారు గొడవ కు దిగారు. మాటా,మాట పెరిగింది. ఆరుపులు,కేకలు, తోపులాటల మధ్య ఇరువర్గాల వారు వీరంగం సృష్టించారు. ఏం జరుగుతుందోనని ప్రధాన సెంటర్ లో ఉన్న ప్రజలు పెద్ద ఎతున గోడవ దగరకు చేరుకున్నారు. ఒక దశలో కొట్టుకునే పరిస్థితికి చేరింది. చివరకు స్థానిక పోలీసులకు సమాచారం అందులో వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు.

## కోటి తలంబ్రాలు భద్రాచలం రాముల వారికి అందజేత



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 25 రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో గత నెల రోజులుగా లక్ష్మి నరసిహస్వామి దేవాలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా కోటి తలంబ్రాలను వలచటం జరిగినది ఇట్టి తలంబ్రాలను గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వరావు అధ్వర్యంలో భద్రాచలం రాముల వారి గుడికి చేర్చి అర్చకులకి అందచేయటం జరిగినది ఈ కార్యక్రమంలో గాదె వెంకటరెడ్డి, కాళంగి వీరబాబు, పోతరాజు ఉపిందర్, గాడిచర్ల సత్యనారాయణ పాల్గోన్నారు

## బి.జే.పి జిల్లా కార్యాలయంలో ఘనంగా హెూలీ సంబురాలు

### తాండ్ర వినోద్ రావుకు ఎం.పి టికెట్ కేటాయింపు సందర్బంగా స్వీట్లు పంపిణీ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** నగరం లోని బి.జే.పి జిల్లా కార్యాలయంలో బి.జే.పి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆద్వర్యంలో ఘనంగా హెూలీ సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభ్కాంక్షలు తెలిపారు. బి.జే.పి అధిష్టానం ఖమ్మం పార్లమెంట్ టికెట్ తాండ్ర వినోద్ రావుకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ,బి.జే.పి అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని జిల్లా లోని కార్యకర్తలు అందరూ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు మందడపు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం జిల్లా



అధికార ప్రతినిధి వెంకట్ నారాయణ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, సోషల్ మీడియా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ విక్రం జాదవ్, దళిత మూర్ఛ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల వీరస్వామి, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు తాజనూత్ భద్రం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణ యాదవ్, అర్బన్ టౌన్ ఉపాధ్యక్షులు గజల శ్రీనివాస్, మహిళా నాయకులు నీలిమ, రజిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి గ్రామంలో హోలీ సందడి

### రంగుల మయంగా పల్లెలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి25) మండలంలో సోమవారం హోలీ వేడుక సందడిగా సాగింది. యువత రంగులు చల్లుకుంటూ రోడ్లపై కేరింతలు కొడుతూ,నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు.మోటర్ సైకిళ్ల పై తిరుగుతూ తోటి మిత్రులకు రంగులు చల్లుతూ కోడి గ్రుడ్లు కొడుతూ యువత అనందోత్సవాలతో అల్లరి చేశారు. తండాల్లో హోలీ వేడుకలలో మహిళలు ఉత్సవంగా పాల్గన్నారు.బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ వరసైనా వారిని అటపట్టిస్తూ సరదా గా జరుపుకున్నారు. బీక్యాతండా వేడుకలో బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్తండాలో సోసైటీ డ్కెరక్టర్ బానోత్ హిరాలాల్,కాంగ్రెస్ నాయకులు బోడా సెట్‌రాం పాల్గని యువతను,మహిళలను ఉత్సహపరిచారు.బీసీ కాలనీ మహిళలు పెద్ద ఎత్తున కదిలి రంగులు చల్లుకుంటూ సంబురాలు జరిపారు.ప్రతి ఏడాది హోలీ వేడుకను రెండు రోజులు చేస్తున్నారు. పంచాగం అనుసరించి సోమవారం చంద్రగ్రహణం ఉందంటూ కొన్ని గ్రామాల్లో ఆదివారంమే హోలీ జరుపుకున్నారు. దేవుడి పెళ్ళిల్లు సైతం జరిపారు.





# నేడు ఉపాధీ హామీ తనిఖీపై అంతర్గత సమావేశం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి25 ) మండలంలోని జాతీయ ఉపాధీ హామీ పథకం సామాజిక తనిఖి పై 26వ తేది మంగళవారం అంతర్గత విచారణ సమావేశం నిర్వహిస్తున్న ఇంచార్జ్ ఎంపీడీవో పర్వీన్ క్రైసర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో 15వ విడుత సామాజిక తనిఖీపై ఎంపీడీవో కార్యాలయంలో ఇన్నర్ ఫోరం జరపటానికి ఉన్నతాధికారులు అదేశించినట్లు ఆమె తెలిపారు. కారేపల్లి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో జాతీయ ఉపాధీ హామీ పథకంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులను మార్చి 13వ తేది నుండి 25వ తేది వరకు అధికారులు తనిఖీ చేసి నివేదికలను తయారు చేశారు.దీనిపై ఓపెన్ ఫోరం నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల దృష్ట్యా దానిని ఇన్నర్ ఫోరంగా మార్చారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన మదుపల్లి భాస్కర్ గౌడ్



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని సీతంపేట గ్రామంలో గల శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి మూడు మండల స్థాయి కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయ కార్యక్రమాంతరం క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని క్రీడలతో సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని ప్రశాంతమైన వాతావరణంలో కబడ్డీ పోటీలు నిర్వహించుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సీతంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి బసవయ్య దేవస్థాన కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు దేవస్థాన కమిటీ మెంబర్ బూర వీరబాబు ముత్తిని వెంకటేశ్వర్లు ఎంపీటీసీ నారపోగు యాకోబు మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు పర్చగాని సతీష్ ఆళ్ళ రవీందర్ గారు నారపోగు కోటయ్య పాండురంగాచారి మేడ వెంకట్రావు కంచర్ల సైదులు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలూరు ప్రభాకర్ రావు భయ్యాన సుభాష్ ఆవులు బాబు తదితరులు పాల్గొన్నారు..

# చింతకాని మండలంలో పెద్దపులికలకలం

### చివరకు హైనా(నక్క)గా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వందనం గ్రామంలో మొక్కజొన్న పొలానికి నీళ్లు కదుతుండగా వింతగా కనిపించిన జంతువుని చూసి పెద్దపులి అని భయపడిన స్థానిక రైతు షేక్ గాలి సాహెబ్... వెంటనే అప్రమత్తమై అటవీశాఖ అధికారులు, చింతకాని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతు చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం...... ఆ జీవి హైనా జాతికి చెందిన నక్కగా గుర్తించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి వేణుమాధవ్ గ్రామస్తులు ఎవరు భయపడవలసిన అవసరం లేదని అన్నారు. పెద్దపులి సంచరిస్తుందనే వార్త గ్రామం లోకి తెలియడంతో గ్రామ ప్రజలు కొంతమేరకు భయాందోళనకు గురయ్యారు విషయం తెలుసుకున్న తర్వాత గ్రామస్తులు దేవుడా అంటూ ఊపిరి పీల్చుకున్నారు.




# వైరాలో ఉత్సాహంగా ఉల్లాసంగా ఘనంగా హోలీ వేడుకలు



హోలీ రంగుల కేళి అంటూ యువత చిందులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరామండలంలోమున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో పట్టణంలో సాంప్రదాయ బద్ధంగా హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగాచిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు హోలీ ఉత్సవాల్లో ఉత్సాహంగా ఉల్లాసంగా హోలీ ని జరుపుకున్నారు . ముఖ్యంగా యువత జోష్ తో హోలీ సంబరాలు మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా రంగుల పండుగను నిర్వహించారు వైరా పట్టణంలో యువకులు చిన్నారులు తీన్మార్ డాన్స్ లతో ధూమ్ ధూమ్ గా అందరూ కలిసి కేకలు కేరింతలతో రంగులు జల్లుకుంటూ అందరూ ఒకచోట చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో హోలీ హోలీ హోలీ రంగు రంగు కేళి అంటూ హోలీ పాటలు పాడుకుంటూ ఆనందంగా సంబరంగా రంగుల వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని ఉప్పలమడక గ్రామంలో స్థానిక మహిళలు యువకులు రంగులు చల్లుకొని ఉట్టుకొట్టే కార్యక్రమంలో డ్రమ్ములు కొద్ది రంగు నీళ్ళతో ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఆదివారం కామ దహనం సోమవారం హోలీ పండుగ జరుపుకున్నారు. వైరా లోని ప్రతి వార్డులో సంబరాలు మిన్నంటాయి హోలీ ని కాముని పున్నమి అని పిలుస్తారని సాధారణంగా హోలీ శీతాకాలం చివరిలో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పాల్గుణ మాసం పౌర్ణమి రోజున వస్తుంది. కొన్ని రోజులు తర్వాత పాల్గణ బహుళ పంచమిని పండుగను ముగిస్తారు వసంత రుతువు ప్రారంభం కావడంతో చెట్ల ఆకులు ర్యాలీ చిగురిస్తాయి ఈ కాలంలో చెట్లు వివిధ రకాల పూలు పూసి మోదుగ చెట్లు పూలు ఎర్రగా అందంగా కనిపిస్తాయి సహజ సిద్ధమైన రంగు లు తయారు చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ ని జరుపుకుంటారు మన జీవితం రంగుల మయం కావాలని ఎన్నో కష్టాలు నష్టాలు బాధలు కన్నీళ్లు వడి దుడుకులు ఏన్ని వచ్చిన ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే మన జీవితమంతా రంగుల మయ%శీ% అవుతుందని పెద్దలు చెప్తుంటారు. భారతదేశ సంస్కృతిలో భాగం హోలీ అని హిందూ ధర్మంలో పండుగకు ఒక పరమార్థం ఉంటుందని అంటారు బాలకృష్ణుని పాల్గొణమాసం పూర్తిమ తిథిలో ఉయ్యాలలో వేసినట్టుగా పురాణాలు తెలుపుతున్నాయి హోలీ రోజున శ్రీకృష్ణుడు ప్రతిమను ఉయ్యాల్లో వేసి డోలి కోత్సవం జరుపుతారని ఈ హోలీ రోజున శ్రీకృష్ణుడు రాధను ఉయ్యాలో పెట్టి రంగుల పులిమి నట్టుగా కూడా చెబుతుంటారు. హోలీ పర్వదిన సందర్భంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాలు పూజలు నిర్వహించారు.హోలీ వేడుకల్లో వార్డు కౌన్సిలర్ లు మాదినేని సునీత మునిసిపల్ వైస్ చేర్మెన్ ముళ్ల పాటి సీతారాములు హోలీ ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడు తూ చీకటిపై వెలుగు చెడుపై మంచి దుఃఖంపై ఆనందం సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. సహజ సిద్ధమైన రంగుల తో వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను పట్టణ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామగ్రామాన హెలీ సంబురాలు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** హెలీ సంబురాలను గ్రామగ్రామాన సోమవారం గణంగా నిర్వహించారు.హెలీ ప్రతిష్టను గుర్తుచేసుకొని చెడుపై మంచి ఎప్పుడైనా విజయం సాధిస్తుందని హోలిక మంటలోఆహుతి కాబడిన విధానాన్ని గుర్తు చేసుకుంటూ రంగులు పోసుకొని సంబురాలు చేశారు.మండలంలోని రాజ్యాతండా గ్రామ పంచాయితీ పరిధిలోని మాజీ సర్పంచ్ మూడ్.సురేష్, వార్డుమెంబర్లు, గ్రామపెద్దలు, ఆడ మగ తేడా లేకుండా హెలీ వేడుకలు గణంగా నిర్వహించారు. హోలిక తన స్వార్థంతో దివాప్మడైన ప్రహ్లాదుడను అగ్నికి ఆహుతి చేయాలని చూడటంతో మహావిష్ణు నామాన్ని జపించిన ప్రహ్లాదుడుపై అగ్ని నిరోధక వస్త్రం తనపై రావడంతో రక్షింప బడిన ప్రహ్లాదుడు కి బదులు హోలిక మంటల్లో ఆహుతి కాబడి%శీ%ది శతాబ్ది కాలం నుండి చెడిపై మంచి సాధించిన విజయాన్ని పురస్కరించుకొని హోలిక దహనను ప్రతి సమత్సరం జరుపుకునే పండుగ అంబురాన%శీ%టాయు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ లు మూడ్.సురేష్, జిల్లా.మహేష్, బాలాజీ, మాంసింగ్, సిద్దు,నీల, నాగదేవి, గ్రామపెద్దలు, యువతి,యువకులు పాల్గొన్నారు.

# సత్తెమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం పాత కారాయిగూడెం గ్రామంలో కొలువైయున్న శ్రీ రాధ కృష్ణుడి గుడి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానందలు పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వేదమంత్రాలతో వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెూలీ పండుగ సందర్భంగా సత్తెమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాద్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు.. ఈ సందర్భంగా పాత కారాయి గూడెం గ్రామ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తిని సుమారు (50) సంవత్సరాలు 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై విఎం బంజర్ పోలీసులు మృతుడి వివరాలుకై విచారణ చేపట్టారు.

## ఘనంగా రజనీ కాంత్ జన్మదిన వేడుకలు




**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (25) :** పట్టణంలో కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు, కాటేపల్లి రజనీ కాంత్ జన్మదిన వేడుకలను ఆయన నివాస గృహం లో ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చరవాని ద్వారా ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల బి ఆర్ ఎస్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, రజనీకి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు బారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రజనీ అభిమానులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూట్టి పందాలు





**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి, అక్కమ్మ పేరంటాల రామలింగేశ్వర స్వామి తిరుణాళ్ళ మహెూత్సవం సందర్భంగా శనివారం రెండు రాష్ట్రాల స్థాయి అనగా ఖమ్మం, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లాల స్థాయిలో ఎడ్ల పూటీ పందాలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీలో 20 జతల ఎడ్లు పాల్గొన్నట్లు కమిటీ వారు తెలిపారు. గెలిచిన వారికి ఆదివారం సాయంత్రం బహుమతులను అందజేశారు. ఈ పోటీలో ఖమ్మం జిల్లా బనిగండ్లపాడు గ్రామానికి చెందిన తల్లపురెడ్డి అంకాల్ రెడ్డి ఎడ్లు 2,601 అడుగులు లాగి ప్రథమ బహుమతిని (30,000) వేల రూపాయలు గెలుచుకోగా, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన షేక్ హజీయ ఎడ్లు 2,285 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతి (25,000)వేల రూపాయలును, ఖమ్మం జిల్లా బనిగండ్లపాడు గ్రామానికి చెందిన తల్లపురెడ్డి రామిరెడ్డి ఎడ్లు 2,229 అడుగుల దూరం లాగి తృతీయ బహుమతి బహుమతి (20,000) వేల రూపాయలును, ఖమ్మం జిల్లా మధిర గ్రామానికి చెందిన మోహన్ ఎడ్లు 2,225 అడుగుల దూరం లాగి చతుర్ద బహుమతి (15,116) వేలరూపాయలును, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తాళ్లూరు గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ఎడ్లు 2,207 అడుగుల దూరం లాగి పంచమ బహుమతి (12,000)వేల రూపాయలను, ఆంధ్ర రాష్ట్రం కృష్ణాజిల్లా తోట్లవల్లూరు గ్రామానికి చెందిన ఆర్.వి.ఎస్ ఎడ్లు 2,192 అడుగుల దూరం లాగి షష్టిమ బహుమతి (10,000)వేల రూపాయను, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జూపూడి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు ఎడ్లు 2,146 అడుగుల దూరం లాగి చెందిన ,సప్తమ బహుమతి (8,000)వేల రూపాయలను, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచల గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరరావు ఎడ్లు 2,018 అడుగుల దూరం లాగి అష్టమ బహుమతి (6,000)వేల రూపాయల%అబ%, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా రాఘవపురం గ్రామానికి చెందిన రామిరెడ్డి సాంబయ్య ఎడ్లు 2,000 అడుగుల దూరం లాగి నవమ బహుమతి (5,800) రూపాయలను, ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా చిన్న పులిక గ్రామానికి చెందిన ఆర్.వి బుల్స్ ఎడ్లు19,61 అడుగుల దూరం లాగి దశమ బహుమతి (5,500) గెలుచుకున్నారు. ఈ బహుమతులను ఆలయ కమిటీ సభ్యులు, దాతలు వి.ఎస్.కె. కన్స్ట్రక్షన్స్ అధినేత వేజెండ్ల సాయికుమార్, యన్నం సత్యనారాయణ రెడ్డి, నీలం రవికుమార్, మాజీ కృష్ణారెడ్డి, శీలం నరేందర్ రెడ్డి, బిందెల వెంకటనారాయణ,యరమల శ్రీనివాస్ రెడ్డి,షేక్ సలాం, కంచేటి భద్రయ్య, శీలం వెంకటేశ్వర్ రెడ్డి, శీలం సత్యనారాయణ రెడ్డి, శీలం అక్కిరెడ్డి, బాణాల శ్రీనివాసరావు, శెట్టిపల్లి కృష్ణారెడ్డి, కొప్పుల శివ నాగరాజు ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ పురోహితులు,అర్చకులు బ్రహ్మశ్రీ కాశావఝల నరసింహమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో కూలిన గోడ



తప్పిన పెను ప్రమాదం... నిలిచిన ధాన్యం కొనుగోలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సమీపంలోని ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లు లో ప్రమాదవ శాత్తు గోడ కూలింది.ఆ సమయంలో హమాలీలు, రైతులు దూరంగా ఉండటం వలన పెను ప్రమాదం తప్పింది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రం కు సమీపంలో ఉన్న సాయి లక్ష్మి ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లు లో ప్రమాదవశాత్తు గోడ కూలింది.కాగా గోడ కూలిన సమయంలో మిల్లు హమాలీలు.రైతులు ఆ సమయంలో బయట ఉండటం వలన పెను ప్రమాదం తప్పింది.గోడ కూలి మిల్లు యంత్రాల పై పడటంతో ఆస్తి నష్టం జరిగింది.యాసంగి ధాన్యం ను రైతులు మిల్లు వద్ద విక్రయించుందుకు వస్తుండటంతో పెద్ద సంఖ్యలో రైతులు ఉన్నారు. కాగా మిలు గోడ కూలిన సమయంలో పెద్ద శబ్దం రావటంలో రైతులు, హమాలీలు పరుగులు తీశారు. మిల్లులో ప్రమాదం జరగడంతో తాత్కాలికంగా ధాన్యం కొనుగోలు నిలిపివేశారు. దీంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తీసుకొచ్చి రహదారి వెంటపడిగాట్లు కాస్తున్నారు. కొంతమంది మిల్లు వద్ద నుంచి ధాన్యం తీసుకెళ్లి దళారులకు విక్రయించుకుంటున్నారు.

## స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ పోటీ పరీక్షల కొరకు ఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానము

ఎస్సీ డి.డి.స్టడీ సర్కిల్ సెక్రటరీ కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ అధ్వర్యంలో 3 నెలల ఫౌండేషన్ కోర్స్, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలతో పాటు, 9 జూన్ 2024న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కొరకు 100 మంది ఎస్సీ నిరుద్యోగుల అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్దతిలో మూడు నెలలు అనగా 26.03.20.24 నుండి 25.06.2024 వరకు భోజన, వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, డిప్యూటీ డైరెక్టర్, సెక్రటరీ ఆఫ్ స్టడీ సర్కిల్ కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కోచింగ్ అవకాశము నిరుద్యోగులైన ఎస్సీ యువతీ, యువకులకు మాత్రమే అర్హులని తెలిపారు సంవత్సరానికి తల్లితండ్రుల ఆదాయము మూడు లక్షలు మించరాదని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెనని, ఇంతకుముందు ఐదు నెలల ఫౌండేషన్ కోర్స్ తీసుకున్నవారు అర్హులుకారని తెలియజేసినారు. పైన చెప్పిన అర్హతలు గల ఎస్సీ విద్యార్థులు తమ తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్ లతో పాటు రెండు ఫోటోలు, ఒక సెట్ జిరాక్స్ కాపీలు తీసుకొని 28.03.2024( గురువారం) ఉదయం 10 గంటల వరకు రాపర్తినగర్ టి.ఎన్. జి.ఓ కాలనీ, రోడ్ నెం.9 ,టి.ఎస్.ఎస్సీ స్టడీ సర్కిల్, ఖమ్మం నందు జరిగే కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కోరారు. వచ్చిన వారిలో మెరిట్ ప్రకారంగా ఖాళీ సీట్లను భర్తీచేయనున్నట్లు తెలిపారు. ఇతర సమాచారం కొరకు 9848494290 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కామేపల్లిలో ఆనందోత్సవాల మధ్య హెూలీ సంబరాలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో హెూలీ సంబరాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి తమ తమ స్నేహితులను వెంట వేసుకొని వెళ్లి మిగతా స్నేహితుల ఇళ్ళకి వెళ్లి రంగులు పూసి రంగోలి ఆడుకున్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో మహిళలు డప్పులతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు గ్రామంలో పండితాపురం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మేకల మల్లి బాబు యాదవ్ నివాసానికి వెళ్లి పలువురు యువత, మహిళలు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రంగులు పూసుకున్నారు.

# ఇల్లందులో అంబరాన్నింటిన హెూలీ సంబరాలు





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి సంవత్సరం జరుపుకునే హెూలీ పండుగ సందర్భంగా ఈసారి ఇల్లందులో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్త్రీలు పురుషులు, వివిధ వర్గాల వారు వృత్తుల వారు అంబరాన్ని అంటే విధంగా హెూలీ సంబరాలను జరుపుకున్నారు. హెూలీ పండగ రోజున చిన్నలు పెద్దలు స్త్రీలు పురుషులు ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ సంబరాలను వ్యక్తపరచుకున్నారు. ఆమ్ బజార్లో హమాలీలు రంగులు చల్లుకుంటూ కేరింతల కొడుతూ వ్యాపారస్తులకు రంగులు పూయడం కోసం పోటీపడ్డారు. మార్వాడి వ్యాపారస్తులు, హిందువులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరుచుకున్నారు. ఇల్లందు మెయిన్ రోడ్, జెకె, గవర్నమెంట్ హాస్పిటల్,పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్లలో ఆటో డ్రైవర్లు ఊరుకులు పరుగులు పెడుతూ రంగులు పూసేందుకు ప్రయత్నించారు. ఇల్లందు మండలంలోని గ్రామీణ ప్రాంతంలో సైతం ఈ ఏడు హెూలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు .

–ఈ హెూలీ పండగ వెనుక కథ సంక్షిప్తంగా.

ఈ హెూలీ పండగ పురాణ గాథ చెడును దహించి మంచిని కాపాడిన సందేశం ఇస్తుందని పెద్దలు పేర్కొంటున్నారు. పూర్వం రాక్షసులకు రాజైన హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుని చంపించేందుకు మంటలచే దహించే శక్తి ఉన్న తన సోదరి హెూలిక ఒడిలో కూర్చోమని హిరణ్యకశిపుడు తన కుమారుడు ప్రహ్లాదుడి ని ఆదేశించడంతో వెంటనే తన తండ్రి ఆదేశాలను అంగీకరించి హోలిక వడిలో కూర్చుని తనని రక్షించమని విష్ణువుని ప్రార్థించి వేడుకున్నాడు ప్రహ్లాదుడు. మంటలు మొదలవుగానే అందరూ చూస్తుండగా హెూలిక శాలువా ఎగిరిపోయి ప్రహ్లాదుడు మీద పడి అతడిని రక్షించింది. హెూలిక మంటల్లో దహనమై కాలిపోయింది. అప్పటినుంచి హెూలీ పండుగను జరుపుకుంటున్నారని నానుడి. హిరణ్యకశిపుడు చెల్లెలైన హెూలిక అనే రాక్షసి దహనానికి సంకేతంగా హెూలీ భోగిమంటలను వేస్తారని ఈ హెూలీ పండుగను వివిధ దేశాల్లో వివిధ రకాలుగా జరుపుకుంటారు. హెూలీ పండుగను సహజరంగులతో ఆడాలి కానీ రసాయన రంగులు వాడవద్దని అలా వాడితే చర్మవ్యాధులు కన్నులు ఎర్రబడడం, కంటి చూపు పోవడం జరుగుతుందని, సంఘసంస్కర్త గాయత్రి పరివార్ మిషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ ఖండేల్వాల్ అన్నారు. రంగుల ఎంపికలో కొద్దిపాటి జాగ్రత్తలు పాటించాలన్నారు. అపరిచితులపై రంగులు పోయెుద్దని తెలిసిన వారిపైనే అనుమతి తీసుకొని రంగులు పోయాలని తెలిపారు.

# అన్ని దానాల్లోకెల్లా ఉత్తమమైనది "నీటి" దానం

**–ఖిద్మతే ఇన్సానియత్ సొసైటీ ఆధ్వర్యంలో శాశ్వత మంచినీటి కేంద్రం ఏర్పాటు**





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అన్ని దానాల్లోకెల్లా ఉత్తమమైనది "నీటి" దానం మొహమ్మద్ (స.అ సం) బోధనలు ఆదర్శమని ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇబ్రహీం,వైస్ ప్రెసిడెంట్ హఫీజ్ జలీల్ అన్నారు. ఎండల వల్ల సామాన్య ప్రజలు మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవద్దనే ఉద్దేశ్యంతో ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శాశ్వత చల్లని మంచినీటి కేంద్రాన్ని ప్రభుత్వ డాక్టర్ మెహమూద్ పాషా చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ చలివేంద్రం కేవలం ఎండాకాలంలోనే కాకుండా 12నెలలు అంటే శాశ్వతంగా ఇక్కడికి వచ్చే రోగులకు మంచి నీళ్ళు అందించే సేవలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, సిరాజ్, గౌస్ , అబ్దుల్ అజీజ్, ఇమ్రాన్ , ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# బంజర నాయకులతో కలిసి హోలీ జరుపుకోవడం ఆనందంగా ఉంది

**– భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్..**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – హెూలీ పండుగ పర్వదినం సందర్భంగా భద్రాచలం ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ తమ కార్యాలయం ఆవరణలో బంజారా నాయకులతో కలిసి హెూలీ పండుగ పర్వదినం వేడుకలు ఘనముగా జరుపుకున్నారు. అనంతర పీవో మాట్లాడుతూ బంజారాల సాంప్రదాయమైనటువంటి హెూలీ పండుగవేడుకలను బంజారా కుటుంబ సభ్యులతో కలిసి వేడుకను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉందన్నారు. హెూలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాయన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు. మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలం మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘ నాయకులు వి.కృష్ణ నాయక్, బి.కృష్ణ, బి.బన్సీలాల్, ఎల్.వెంకటేశ్వర్లు, అర్.భాష, బి.గోవిందు, బి.వెంకటేశ్వర్లు, మదర్ నాయక్, బి.బిచ్చ, బి.తారాచంద్, జి.రాందాస్ నాయక్, బి.వీరన్న, బి.జుంకీలాల్, టి.మోహన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి నాదే

**– ధీమా వ్యక్తం చేసిన సుందరి సురేష్.**



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – మండలం కాంగ్రెస్ అధ్యక్ష పదవి తనకే దక్కుతుందని సుందరి సురేష్ ధీమా వ్యక్తం చేశారు.. అంతేకాకుండా తన నాయకత్వానికి మండల ప్రజల నుంచి, నాయకుల నుంచి సంపూర్ణ మద్దతిస్తున్నారని వెల్లడించారు. మండల అధ్యక్ష పదవి చేపట్టగానే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సూర్య పత్రిక ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నా పుట్టినిల్లు లాంటిదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుందరి జగపతిరావు వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఆ రోజు నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని తన శక్తి మేర కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీ మీద ఉన్న అంకిత భావంతో పార్టీకి కష్టపడుతున్నానీ కొంతమంది నాయకులు ప్రజారాజ్యం, టిడిపి వెళ్లి వచ్చినవారేనని తను మాత్రం ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మీద మక్కువతో నేటి వరకు కాంగ్రెస్ లోనే ఉన్నానని అట్టి తనకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి అడిగే హక్కు తనకు ఉందని, వ్యవసాయాన్ని సైతం పక్కనపెట్టి మండలంలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అడుగుజాడల్లో నడుస్తూ అటు పార్టీ కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు తన శక్తి మేర సహాయం చేస్తున్నాను. భద్రాచలం, దుమ్ముగూడెం మండలంలో అధ్యక్ష పదవులను కాంగ్రెస్ పార్టీ యువకులకు ఇచ్చి ప్రోత్సహించిందనీ. అదేవిధంగా యువకుడనైన తనకు మండలాధ్యక్ష పదవి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేసారు.

# గోటి తలంబ్రాల ఊరేగింపు

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– శ్రీరామనవమికి భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో ఉపయోగించే గోటి తలంబ్రాలును గత నెల రోజుల నుండి నిష్టగా వడ్లను గోటి తో వలిచి వాటిని గ్రామంలోని గ్రామ దేవత దగ్గర పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు వాటిని అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం నుండి భద్రాచలం వరకు కాలినడక ద్వారా భద్రాచలంలో ని శ్రీ స్వామివారి దేవస్థానం కు తీసుకువెళ్లారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి - సీఐటీయూ డిమాండ్.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు సింగరేణి ఏరియాలో షెడ్యూల్డ్ కార్మికులలో పెరిగిన ధరలు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సీఐటియు అధ్వర్యంలో సి ఎస్ పీ బస్తీ, సీ హెచ్ పీ పని ప్రాంతాల లారీ అడ్డాలు, ఎస్ అండ్ పీ సీ ఆఫీసు లలో సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో అబ్దుల్ నబి మాట్లాడుతూ మార్కెట్లో పెరిగే ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం శాస్త్రీయంగా కనీస వేతనాలు రూ 26వేలు తగ్గకుండా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు, సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ , కోల్ లారీ డ్రైవర్ లు, క్లీనర్లు, మెకానిక్,హెల్పర్లు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రాములోరి పెండ్లి పనులు ప్రారంభం

**- ఏప్రిల్ 17, 18 తేదీల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవములు..**
**- భద్రాద్రి శ్రీ సీతారాముని పెండ్లికి తలంబ్రాలు సిద్ధం**
**- మిథిల స్టేడియంలో రంగాఅంగారంగా వైభవముగా జరగనున్న భద్రాద్రి రాముని పెండ్లి..**





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో రాములోరి పెళ్లి పనులు ప్రారంభమైనవి ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో డోలోత్సవము వసంతోత్సవం నిర్వహించిన అనంతరం, భజంత్రీలు తాల మేళాల మధ్య ముత్తైదులు పసుపుకొట్టి పనులు ప్రారంభించి రాములోరి పెళ్లి తలంబ్రాలు కలిపారు. ఏప్రిల్ 17న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము లు జరగనున్న క్రమంలో మిథుల స్టేడియంలో శ్రీ సీతారాముని కళ్యాణం రంగా వంగ వైభవంగా జరుగునున్నది. భక్త శ్రీరామదాసు చేయించిన అభరణాలను ధరింపజేయించి రామయ్య పెండ్లి కొడుకుకు గా సీతమ్మ పెళ్లికూతురుగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో హెూలీ పండుగ సందర్భంగా బ్రహ్మోత్సవం వసంతోత్సవం సంప్రదాయ బద్ధకంగా నిర్వహించారు.. ముందుగా గోదావరినది జలాల బిందెను తీసుకొచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, హెూలీ పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి సహస్రధారతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.. శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఉయ్యాల్లో ఆసీనులను చేసి డోల ఉత్సవం నిర్వహించిన క్రమంలో హస్తాన గాయకులు భక్త శ్రీరామదాసు, తూము నరసింహా దాస కీర్తనలను ఆలపిస్తుండగా నక్షత్ర కుంభ హారతిని స్వామి వారికి ప్రత్యేకంగా ఆలాపన కీర్తనలను వినిపించారు.. హెూలీ పౌర్ణమి నాడు నిర్వహించిన డోల ఉత్సవం, వసంతోత్సవం రోజున భద్రాద్రి రామున్ని పెళ్లి కుమారుడుగా చేసినట్లు భక్తులకు గాడమైన విశ్వాసమైన నమ్మకం అలాగే ముందుగా ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తులకు ఆంజనేయ స్వామికి లక్ష్మీ తాయారు అమ్మవారికి సంప్రదాయం ప్రకారం వసంతము వెదజల్లారు.. మిథున స్టేడియం వద్ద ముత్తైదువులతో పసుపు కొట్టిన అనంతరం కళ్యాణ తలంబ్రాలు కలిపి వేడుకను రంగవంగ వైభవముగా నిర్వహించగా భక్తులు తనివి తీరా చూసారు.. ఈ వేడుకలు సందర్భంగా సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్య కళ్యాణాన్ని భద్రాచలం దేవస్థాన%శీ% ఈ ఓ ఎల్ రమాదేవి నిలిపివేశారు..

# భద్రాద్రి రాములోరి పెండ్లి ముహూర్తం ఖరార్

**- గోటి తళంబ్రాలతో భద్రాద్రికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ .**
**- 2000 మందికి అన్నదానం చేసిన నృసింహ సేవా వాహిని.**







భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):– భద్రాచలంలో భద్రాద్రి రాముని పెళ్లి ముహూర్తం ఖరారు కావడంతో మిథుల స్టేడియం నందు రంగవంగ వైభవంగా శ్రీ సీతా రాముని పెండ్లి పనులు ప్రారంభమైనవి ఈ క్రమంలో ప్రతి నిత్యం ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో తరిస్తున్న నృసింహ సేవా వాహిని నేడు భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం హెూలీ పార్వదినాన ప్రతి గడప రామయ్య కళ్యాణం కొరకు ఈ తలంబ్రాలను రామ నామం చెపుతూ గోటితో వలిచి తేవడం ఆనవాయితీ ఈ సంవత్సరం అనేక మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రికి రావడం జరిగినది. రామయ్య సేవలో మనవంతు సేవలు అందించాలని నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నడిచి వచ్చే భక్తులకొరకు అనేక ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చడమే కాకుండా సుమారు రెండువేల మందికి అన్నప్రసాదాన్ని అందించి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచింది శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రాముడు నడయాడిన ఈ పుణ్య భూమిలో రామ కార్యం కొరకు వచ్చే భక్తులకు మా వంతు సేవలందించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి హెూలీ పర్వదినాన మజ్జిగ మంచినీరు, పానకం, అన్నప్రసాదం అందిస్తూ వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ సంబురాలు..



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండల వ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య సోమవారం ప్రజలు హెూలీ పండుగను జరుపుకొన్నారు. పల్లెలోని ఏ వీధిలో చూసినా హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హెూలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 15 బోరింగ్ పంపులు ఏర్పాటు

**– రూ 7.50 లక్షలతో పనులు ప్రారంభం**



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) – షిలోహు మినిస్ట్రీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల కేంద్రంలో బోరింగ్ పంపుల ఏర్పాటు పనులను షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక సోమవారం ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రార్ధనా మందిరాల్లో నీటి వసతుల సదుపాయం నిమిత్తం షిలోహు మిని స్ట్రీస్ ఆధ్వర్యంలో 15 బోరింగ్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రార్ధన మందిరాలలో తోపాటు ఆయా కాలనీలో గ్రామస్తులకు నీటి సమస్యను తీర్చాలని బోరింగ్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ 15 బోరింగ్ పంపులకు రూ. 7.50 లక్షలు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరుపాడు, విఆర్ పురం, కూనవరం, ఎటపాక, పినపాక, అశ్వాపురం, కరకగూడెం, బూర్గంపాడు తదితర ప్రాంతాలలో ఈ బోరింగ్ పంపులు ఏర్పాటుతోపాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ హైదరాబాదు బృందం సభ్యులు బ్రదర్ చింతల ప్రవీణ్కుమార్, బ్రదర్ స్టీవ్ ఎలియట్ ములక, బ్రదర్ షాలోమ్రాజు, భద్రాచలం బూర్గంపాడు పాస్టర్లు మోతుకూరి సైమన్, డి. పెద్దారావు, టి. మహిమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపల్లిలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

ఆళ్ళపల్లి. సూర్య (మేజర్ న్యూస్) – హెూలీ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని ఆళ్లపల్లి మర్కోడు రామాంజి గూడెం, అనంతోగు రాయపాడు, లక్ష్మీపురం వెంకటాపురం, తిర్లాపురం తదితర గ్రామాల్లో హెూలీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ ఠాణా సిబ్బందితో కలిసి ఎస్ ఐ రతీష్ మండల కేంద్రంలో వ్యాపారస్తులు వివిధ పార్టీల నాయకులతో కలిసి రంగులు జల్లుకుంటూ వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. యువకులు చిన్నారులు మేళతాళాలతో సంబరంగా ఆనందోత్సవాల నడుమ కేరింతలు కోరుతూ వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా చేయూత ట్రస్ట్




బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – నిరుపేదలకు అండగా చేయూత ట్రస్ట్ నిలబడుతుందని ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలపరిధిలోని మోరంపల్లి గ్రామంలో చేయూత ట్రస్ట్ నూతనంగా రిజిస్ట్రేషన్ పొందడంతో గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు రిజిస్ట్రేషన్ పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేయూత ట్రస్ట్ ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తుందని ప్రధానంగా విద్య, వైద్య రంగాలను ఎంచుకొని నిరుపేద కుటుంబాలను గుర్తించి అవసరమైన చోట హార్దికంగా సహకారాలు అందిస్తూ చెయ్యి పట్టుకొని నడిపిస్తూ భవిష్యత్ తరాలకు చేయూత సేవలు ప్రతి ఒక్కరిలో సహాయం చేసే గుణం బయటకు వచ్చే విధంగా చేయూత ట్రస్ట్ అడుగులు వేస్తున్నారు. నిరుపేద కుటుంబం అనారోగ్యంతో ఆసుపత్రి పాలైనప్పుడు వారికి అండగా నిలబడి ఆర్థిక సహాయం చేయడంతో పాటు పలువురి దాతల సహకారం కూడా అందే విధంగా చేయుత ట్రస్ట్ మార్గం చూపుతుందన్నారు. గత ఏడాదిగా చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు పట్ల ఎంతో ఆత్మ సంతృప్తి కలిగించిందన్నారు. భవిష్యత్తులో కూడా చేయూత ట్రస్ట్ సేవలు జిల్లా స్థాయిలో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, కే.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాదె నర్సిరెడ్డి, ట్రెజరరీ పుట్టి రాజేష్, గౌరవ అధ్యక్షులు కైపు రామచంద్రారెడ్డి, కైపు చిన్న నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కామిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మేడ లక్ష్మిరెడ్డి, సెనగ మల్లేస్వరరావు, మూల లక్ష్మిరెడ్డి, మోహన్‌బాబు, కిషన్, బాలు, కామసాని సాయి శ్రీనాథ్, కే.నరసింహారెడ్డి, డా.రాజశేఖర్‌రెడ్డి, అనీఫ్, సాయిబాబు, వెంకటరమణారెడ్డి, కామిరెడ్డి వెంకటనాగిరెడ్డి, దినేష్‌రెడ్డి, ఆవుల రవీందర్ రెడ్డి, నిమ్మల గణేష్, బొబ్బల వెంకటరామిరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, వి.వి.వి.సత్యనారాయణ. శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవానగరంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**– వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – చర్ల మండలంలోని దేవానగరం గ్రామంలో కొలువైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భా గంగా నిర్వహించిన కల్యాణాన్ని, ఆలయ ప్రధాన అర్చకులు పంచామృతాభిషేకంతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేసి అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల మధ్య అంగరంగ వైభవంగా లక్ష్మి వెంకటే శ్వర సాములోరి కల్యాణం నిర్వహించారు. వేలసంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలో గోవింద నామాలతో మార్మోగింది అనంతరం భక్తులకు భోజన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం చర్ల మండలంలోని పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవంలో తోలే శ్రీనివాసరావు, తాటి వెంకట్రావు, కుర్సం జగన్, తాటి శ్రీనివాస్, తోలే రామకృష్ణ, కనితి వెంకటేష్, టింగ రవీంద్ర, తాటి నరసింహమూర్తి, తాటి కన్నయ్య, కారం శ్రీను, గ్రామస్తులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## దాడి ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు

ఆళ్ళపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధి పెద్దూరు గ్రామంలో ఒక వివాహ వేడుకలో జరిగిన ఘర్షణలో దాడి చేసినటువంటి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదయింది. స్థానిక ఎస్సై రతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఒక వివాహ వేడుకలో పెళ్లికూతురిని పెద్దూరి నుండి బోడాయికుంట తరలించే సమయంలో తలెత్తిన ఘర్షణలో బోడాయి కుంట గ్రామానికి చెందిన కొమరం నాగేశ్వరరావు, అనే వ్యక్తిపై పెద్దూరు గ్రామానికి చెందిన కొమరం లక్ష్మయ్య కొమరం రామయ్య మద్యం మైకంలో దాడి చేసాడు. బోడాయికుంట గ్రామానికి చెందిన ఏడూల నాగేశ్వరరావు అనే వ్యక్తి అడ్డుపడగా తనను కూడా విపరీతంగా కొట్టడమే కాకుండా చంపుతామని బెదిరించారని కొమరం నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రామవరంలో ఘనంగా హోలీ

**– కుల మతాలకు అతీతం గ హోలీ పండుగ**

**– వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా ఆడుకునే పండుగ హోలీ**

**– 10 వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ**





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – రామవరం మార్వాడిల ఆధ్వర్యంలో రాధాకృషమక్కాడ్ మనుమడి హోలీ అలంకరణలో మేళతాళాల అలంకరణతో జరిగిన హోలీ పండుగలో 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోలీ అనేది కులాలకు, మతాలకు, వయసుతో తారతమ్యం లేకుండా అత్యంత ఉత్సాహభరితంలో ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగ జరుపుకోవడం అభినందనీయమన్నారు. హోలీ పండుగ మార్బడీలు, లంబాడీలు తరతరాలగా హోలీ పండుగ సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రమేష్‌కుమార్‌మక్కడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, మార్వాడీలు ఓం నారాయణమక్కడ్, రాధాకృష్ణమక్కడ్, హరిమక్కడ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం.

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 26న పెన్షనర్ల భవనములో “శరత్‌కంటి ఆసుపత్రి” వారు కంటి వైద్య శిబిరము నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు చింతోజు బ్రహ్మారావు, షాబుద్దీన్‌ఖాన్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిదే ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని పెన్షనర్లు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, విద్యుత్ సంస్థ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా వసంతోత్సవం




కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – వసంతోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ లక్ష్మీదేవిపల్లి మండలం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు, సదరు మహిళలు అందరూ కలిసి సీతారాముల కళ్యాణోత్సవం భాగంగా భద్రాచలంలో జరగబోవు వసంతోత్సవ కార్యక్రమానికి గోటి తలంబ్రాలు, ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పువ్వులు, పండ్లు, స్వీట్లు సుమారుగా 30 రకాలు ప్లేట్లు తయారు చేసుకుని భద్రాచలం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీదేవిపల్లి ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత అభయ శ్రీ వెంకటేశ్వరస్వామివారి కళ్యాణం



**– వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, బ్రహ్మన్న, ఎంపీపీ**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని బండ్లసిరిగుట్ట గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత అభయ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 18 వ వార్షిక కల్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయంను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించినారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత అభయ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గోని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, అశ్వాపురం మండలం ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారాభవన్‌లో ఘనంగా హోలీ సంబరాలు

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక బంజారాభవన్‌లో హోలీ పర్వదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బంజారా నాయకులు, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు పాల్గొని బంజారాలు ఘనంగా నిర్వహించే పండుగల్లో హోలీ పండుగ ప్రముఖమైందని, ఈ హోలీ ప్రతి బంజారాల జీవితాల్లో రంగులు నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బంజారాభవన్ అధ్యక్షులు బాలునాయక్, ఎస్టి అసోసియేషన్ అధ్యక్షులు ఆంగోత్ రాందాస్‌నాయక్, కోర్రా రాములు, భూక్యా సక్రాంనాయక్, శు లాల్‌నాయక్, డిఈ బలరాం నాయక్, బాబునాయక్, డిఈ భీమ్యా నాయక్, ప్రవీణ్, బోడ బన్సిలాల్‌నాయక్, ఎం.రమేష్‌నాయక్, ఏడిఈ, బానోత్ బాబురావునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు













కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన హెూలీ వేడుకల్లో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ దంపతులు, పిల్లలతో కలిసి పాల్గొన్నారు. రంగుల పండుగ రావడంతో ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. చిన్న పెద్ద తేడా తెలియకుండా రంగులతో ఆడుకున్నారు. జిల్లా కలెక్టర్, పిఓ దంపతులు పిల్లలతో, సిబ్బందితో సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో హానికరమైన రంగులు కాకుండా సహజమైన రంగులను వాడి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, పరిపాలనాధికారి గన్యా, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హెూలీ వేడుకలు





కొత్తగూడెంక్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్)-జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హెూలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజు ని ఆహ్వానించారు. అక్కడ అధికారులు, సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఎస్పీ తో కలిసి అధికారులంతా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు. జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లో ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతకాని కులం పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి

**-మా కులానికి క్షమాపణలు చెప్పాలి.**
**-రాష్ట్ర నాయకులు,ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- గోదావరిఖనిలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో తమ కులం పై అనుచిత వాఖ్యాలు చేస్తూ, అధికార పార్టీ బలుపుతో తమ నేతకాని కులాన్ని నీతి, జాతి లేని కులమంటూ, పొగరు పట్టిన మాటలు మాట్లాడిన కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి వాఖ్యాలను ఖండిస్తున్నామని జాడి నాగరాజు ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ నేతకాని ఒక ప్రకటనలో తెలిపారు. తమ కులస్థులు తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని , అందుకే అపట్లో తమ కులానికి కెసిఆర్ ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఓయూ జేఏసీ చైర్మన్ గా ముందుండి తెలంగాణ ఉధ్యమాన్ని నడిపించిన దుర్గం భాస్కర్ తమ కులం వారని మీకు తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న రామటెంకి శ్రీకాంత్‌ది తమ కులం అని నీకు తెలియదా అన్నారు. రాష్ట్ర రాజధాని వేదికగా ఉద్యమాల్లో ఓయూ ప్రొఫెసర్ జాడి మురళీధర్ , మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య , గోమస శ్రీను, గోగు సుధాకర్ దుర్గం సారయ్య వీళ్లంతా ఉద్యమం లో పాల్గొన్నది మీకు కనపడలేదా, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నది మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఓట్లకు మాత్రమే మా కులాన్ని ఉపయోగించుకుంటూ, పదవులు మాత్రం మీరు అనుభవిస్తున్నారు. ఉద్యమాల్లో అందరం చేసిన మేము మాత్రమే ఉన్నామని ఆర్థిక, రాజకీయ అహంకారంతో, మా కులాన్ని వెనక్కి నెట్టి వేస్తూ, చివరకు కులాన్ని అవమానిస్తావా? ఖబడ్దార్ గుమ్మడి కుమార స్వామి మా నేతకాని కులానికి బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి, కరీంనగర్ మహబూబాద్ జిల్లాలలో అత్యధికంగా ఉన్న తమ కులస్థులకు ఓటు తో మీకు తగిన బుద్ధి చేపుతామని, మిమ్మలని మా విధుల్లో తిరగనియ్యమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండగొర్ల కోటేష్, జాడి లక్ష్మీనారాయణ, దుర్గం సురేందర్, జాడి సోమయ్య, రామటంకి దామోదర్, జాడి వినయ్ ,జిమ్మిడి పూలమ్మ, జాడి భాగ్యలక్ష్మి, రితీష్, జాడి వినయ్, దుర్గం సురేందర్ పాల్గొన్నారు.

## వంకాయలపాటి అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వంకాయలపాటి మురళీకృష్ణ అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన అంత్యక్రియల సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని, మురళి భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పట్ల వంకాయలపాటి చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, బంధువులు, పైడిపల్లి మనోహర్, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మచ్చా శ్రీనివాసరావు, నల్లమల్ల సత్యం, పైడిపల్లి మహేష్, మెడికల్ భాను, గద్దె రాఘవయ్య, హరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్న హెూలీ







– కార్మికవాడల్లో హెూలీ సంబరాలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు హెూలీని ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం పట్టణంలోని పలు వీదుల్లో, కార్మికవాడల్లోను హెూలీ సందర్భంగా ఒకరిపై ఒకరు గులాలను చల్లుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సింగరేణియులు కార్మికవాడల్లో పెద్దఎత్తున యువతి యువకులు మహిళలు వీధుల్లోకి వచ్చి రంగునీళ్ళు చల్లుకోవడమే కాకుండా పలురకాల రంగులను పూసుకున్నారు. ముసలి ముతక సైతం హెూలీ పర్వదినాన్ని ఆనందోత్సహాలతో ఒక సినిమా రచయిత రాసిన



హెూలీలా రంగ హెూలీ అంటూ పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు. శ్రీనగర్‌కాలనీలోని బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్న నిరంజన్ వారి ఏరియాలోని ఇంటింటికి తిరిగి రంగులు చల్లారు. హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని తమ ఇండ్ల ముందు రంగులు చల్లుకుంటూ చిన్నారులు కేరింతలు కొట్టారు. విద్యానగర్‌కాలనీలోని ఎస్‌బిఐ మేనేజర్ తన ఇంట్లో పిల్లలతో సహా హెూలీ







ఆడారు. ప్రతి వీధిలోను కార్మికవాడల్లోను ఎక్కడ చూసిన రంగుల మయంగా మారింది. సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణకు తన అన్యువయులు గులాలు చల్లి శుభాకాంక్షలు తెలిపారు.

## హెూలీ వేడుకలలో పాల్గొన్న జడ్పిటిసి శ్రీలత



బూర్గంపాడు, సూర్య( మేజర్‌న్యూస్) – మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాయన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు. మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతున్నాయని పేర్కొన్నారు భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, అనంతరం మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ వేడుకలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ధర్మసోతూ నరేష్..





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో సోమవారం హెూలీ పండగ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా బంజారా కాలనీలో నిర్వహించిన హెూలీ వేడుకలలో బంజారా కుల సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ధర్మసోతూ నరేష్ పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కునుసోతూ చెన్నరావు, కునుసోతూ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీసంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం

– భక్తులకు అన్నదానం

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని ఇరవెండి గ్రామంలో గోదావరి నదీతీరాన కొలువైన శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం సోమవారం కన్నులపండువగా జరిగింది. వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12.06 గంటలకు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. తాళ్లూరి రాజాశ్రీకృష్ణ, గాయత్రీ, తాళ్లూరి జయశేఖర్ ,నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కల్యాణంలో తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ఎన్నారైలు డాక్టర్ అనితారాణి ,గొట్టిపాటి ప్రవీణ్ కుమార్, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయ రేణుక దంపతులు కుటుంబసభ్యులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారికి తాళ్లూరి కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణానికి వచ్చిన భక్తులకు భారీగా అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రమేష్, చేకూరి ప్రసాద్, మదపాటి ప్రకాష్, మోహనరావు, తాళ్లూరు జగన్నాధరావు, మహంకాళి రామారావులతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.



## హెూలీ సంబరాల్లో విషాదం

– వాగులో దిగి ప్రాణాలు కోల్పోయిన యువకుడు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు యువకులు ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. సోమవారం ఈ క్రమంలోనే నలుగురు యువకులు మండలపరిధిలోని సాటివారిగూడెంకు సమీపంలో గల రంగులు కడుక్కునేందుకు వాగులోకి దిగారు. దీంతో మోకాళ్ళ రాంబాబు (25) అనే యువకుడు వాగులో పడి మృతిచెందడం ఆ గ్రామంలో విషాదం నెలకొంది. రంగులు పోసుకొని సంబరాలు చేసుకున్న అనంతరం రాంబాబు తన ఇంటికి వెళ్లిపోయాడు. ఆటో డ్రైవర్‌గా జీవనం గడుపుతున్న రాంబాబుకు సంబంధించి మరో ముగ్గురు యువకులు ఆయన ఇంటికి వెళ్లి ఒక్కడే మద్యం సేవించాడు. అనంతరం ఒంటిమీద ఉన్న రంగులు కడుక్కునేందుకు సమీపంలో ఉన్న వాగువద్దకు వెళ్లాడు. మద్యం మత్తులో ఉన్న రాంబాబు వాగులో దిగడంతోనే ఒక బండపై కాళ్లు పడి జారి లోతైన గుంతలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## అశ్వారావుపేటలో హెూలీ సందడి

– రంగులు పూసుకుంటూ నృత్యాలు





అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల వ్యాప్తంగా రంగుల పండుగ హెూలీని ఆనందోత్సాహాల నడుమ సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయబద్ధంగా కోలాహలంగా ఒకరిపై మరొకరు ప్రకృతి రంగులు చల్లుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అశ్వారావుపేట పట్టణంలోని పలు వీధులలో మండలంలోని పలు గ్రామాల్లో గ్రామస్థులందరూ కలిసికట్టుగా హెూలీ పండుగను జరుపుకోవడం జరిగింది. చిన్న, పెద్ద, యువతీ యువకులు, రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. నృత్యాలు చేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. దీంతో హెూలీ సందడి నెలకొంది.

## బిఆర్‌యస్ ఉద్యమ నాయకుడు దొడ్డా రమేష్‌కు పితృవియోగం

– ఓదార్చిన మెచ్చా, జడ్పీటీసీ పైడి..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – బిఆర్‌యస్ ఉద్యమనాయకుడు, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ తండ్రి దొడ్డా శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు రమేష్ నివాసానికి చేరుకొని మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. కుటుంబ పెద్ద కోల్పోవడంతో కుటంబ సభ్యులు ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని, కుటుంబానికి పార్టీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.

# విప్పలమడకలో హోలీ సంబురాలు





వైరాసూర్యమేజర్ న్యూస్ః-

వైరా మండలం విప్పల మడక గ్రామం లో హోలీ పండుగ సందర్భంగా స్థానిక మహిళలు యువకులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు గ్రామంలో యువకులు రంగులు చల్లుకొని వినూత్నంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు ఉట్టి కొట్టే కార్యక్రమంలో డ్రమ్ములకొద్ది రంగుల నీళ్లతో ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మహిళలు సైతం పాల్గొన్నారు హోలీ పర్వదినం సందర్భంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించి రంగులు చల్లుకొని ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు యువతి యువకులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి భజన కార్యక్రమం



వైరాసూర్యమేజర్ న్యూస్ః

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగా రావు రాజేశ్వరి దంపతుల 29వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి భజన కార్యక్రమం నిర్వహించారు ఖమ్మం కు చెందిన ఆంజనేయ స్వామి భక్తమండలిచే కార్యక్రమం నిర్వహించారు భజన కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు భజన కార్యక్రమంలో బంధువులు స్నేహితులు భక్తులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో యూత్ కేరింతలు కొడుతూ.... రంగులు చల్లుకుంటూ...ఆనందోత్సవాల నడుమ సంబరాలు చేశారు.యూత్ ప్రతినిధి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో యువకులు సంబరాలు చేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.

వివిధ శాఖల అధికారులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపూడి రోహిత్,అనంతు మనోజ్, సాయినవీన్,లక్కం శ్యామ్, సుదర్శన్,గొలుసు పవన్, కైలాసపు గోపి,వినీత్, సాయి,దిలీప్,భాను సాయి, శివ గణేష్,ఆదిత్య, గ్రీష్మంత్ తదితరులు పాల్గొన్నారు.మండలం లోని వివిధ తండాలలో గిరిజనులు సాంప్రాదాయ నృత్యాలతో సంబరాలు ఘనంగా నిర్వహించారు.




# ప్రాణాలు తీస్తున్న అధిక వడ్డీ వ్యాపారులు

## -మండలంలో జోరుగా అక్రమ వడ్డీ వ్యాపారం, -యువత, చిరు వ్యాపారులే లక్ష్యంగా దందా...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :

మండలంలో అక్రమ వడ్డీ వ్యాపారులకు పట్ట పగ్గాలు లేకుండా పోతుంది. చిరు వ్యాపారులు, రోజువారి కూలీలు, కార్మికులు,యువకులు, కార్మికులు పనికి వెళ్లే కూలీలు, సామాన్య జనం చుట్టే ఈ దందా కొనసాగుతోంది.రూ.5 రూ,10, రూ,15 చొప్పున వడ్డీకి అప్పులు ఇచ్చి చక్ర వడ్డీలు వసూలు చేస్తున్నారని, విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి . ఇదిలా ఉండగా అధిక వడ్డీల రూపంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.



**పెట్టుబడి లేకుండా వ్యాపారం :**

ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు డబ్బులు ఉంటే చాలు వ్యాపారం మొదలు పెట్టేస్తున్నారు. ఎక్కువగా ఈ వ్యాపారంలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో చిరు వ్యాపారస్తులు యువత, నిరుపేద కుటుంబాలే లక్ష్యంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ప్రాంసరీ నోటు, తెల్ల కాగితాల మీద సంతకాలు తీసుకుంటూ అడిగిన కాడికి అప్పులు ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఒప్పందం పేరిట ఉద్యోగుల ఏటీఎం కార్డు సైతం జామీనులుగా తీసుకొని అధిక వడ్డీలను తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఒక చిరు వ్యాపారి రూ,10 వేల రూపాయలు అప్పు తీసుకుంటే ముందే పదిహేను వందలు రూపాయలు తగ్గించి ఎనిమిది వేల ఐదు వందలు ఇస్తున్నారు. మూడు నెలల్లో అప్పు మొత్తం చెల్లించాలని ,షరతులు విధిస్తున్నారు. గడువులోగా అప్పు తీర్చకుంటే తీసుకున్న అప్పు అసలు తో పాటు అపరాధ రూపంతో అదనంగా వసూలు చేస్తున్నారు.

**ముక్కు పిండి మరీ వసూళ్లు**

యువత, చిన్న హొటళ్లు,కిరాణా దుకాణాలు, కూరగాయల చిన్న వ్యాపారులు, టీ,టిఫిన్స్, ఫుట్ పాత్ లపై వ్యాపారం చేస్తున్న వారే లక్ష్యంగా వ్యాపారులు అప్పులు ఇస్తూ దందా కొనసాగిస్తున్నారు. అయితే కొన్ని సందర్భాలలో అప్పులు వసూలు చేసే సమయంలో గొడవలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. సొమ్ము కట్టలేని వారు వ్యాపారాలను, ఉద్యోగాలను వదులుకొని ఉన్న చోటు నుండి మకాం మార్చిన సంఘటనలు అనేక ఉన్నాయి.మండల కేంద్రానికి చెందిన వడ్డీ వ్యాపారులు కొన్ని లక్షలను వ్యాపారులకు ఇవ్వడం జరిగింది. తీసుకున్న వ్యక్తులు సకాలంలో అసలు చెల్లించి, పైగా వడ్డీ మొత్తం చెల్లించినప్పటికీ అపరాధ రుసుము, చక్రవడ్డీ, బారు వడ్డీల పేరుతో మోయలేని భారాన్ని రుణగస్తులపై వేయడం జరిగింది. అప్పు తీసుకున్న వ్యక్తి వ్యాపారం సరిగ్గా నడవక పోవడంతో అధిక వడ్డీ వ్యాపారికి అప్పు మొత్తం చెప్పడం కాస్త లేటు అయింది. అప్పుడు ఆ వ్యాపారులు స్థానిక పోలీస్ స్టేషన్లో రుణగస్తులపై ఫిర్యాదు చేయడం జరిగింది. స్థానిక ఎస్సై, సీఐలు ఇరువురిని పిలిపించి వివరాలు తెలిసి కూడా అధిక వడ్డీకి అప్పు ఇచ్చినట్లు తేలింది. దాంతో స్థానిక ఎస్ఐ,సిఐలు ఆ వ్యాపారుల నుఅనుమతి లేకుండా వ్యాపారం నడిపిస్తున్నారని ,ఆపైన అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చినట్లయితే కఠినమైన చర్యతో పాటు కేసు నమోదు చేయడం జరుగుతుందని, మందలించారు.ఇలాంటి సంఘటనలు స్టేషన్ వరకు వెళ్లినా కూడా ప్రజా ప్రతినిధులు సయోధ్య కుదిరించి రాజీలు పెట్టడం జరుగుతుంది.

ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రానివి మరెన్నో ,లేకపోలేవు, యువతకు మాత్రం ఒక వ్యసనంలా మారింది ఈ సందర్భంగా జరుగుతున్న వరుస ఘటనలపై పలువురు స్పందిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులకు రైతులకు, స్వయం ఉపాధి పొందేందుకు యువకులకు నిరుద్యోగులకు ఎటువంటి షరతులు లేకుండా బ్యాంకు కాన్సెంటు లేకుండా జమానత లేకుండా ఉన్న సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని, అప్పుడే సామాన్యులు ఈ అధిక వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా వ్యాపారాలు కొనసాగించుకుని అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని సూచనలు చేస్తున్నారు. ఎలాంటి జామీను లేకుండా రుణ సౌకర్యం కల్పించాలి. సిపిఐ మండల కార్యదర్శి (భూక్య నరసింహ ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంఘాలకు, మహిళా సంఘాలకు చిరు వ్యాపారులకు, మరియు నిరుద్యోగ సంఘాలకు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందేందుకు పావలా వడ్డీ మరియు వడ్డీ లేని రుణ సౌకర్యం అందించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే సామాన్య ప్రజలను వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లకుండానియంత్రించవచ్చు.

# విద్యార్థి సంఘం ఎన్నికల్లో యునైటెడ్ లెఫ్ట్ ప్యానల్ ఘన విజయం

## -బీ జే పీ కి చెంప పెట్టు : -పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ :

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉన్న ప్రతిష్టాత్మక యూనివర్సిటీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ ఘన విజయం సాధించడం పట్ల ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డి ఎస్ యు) ఖమ్మం జిల్లా కమిటీ హర్షాన్ని వ్యక్తం చేసింది .మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న బిజెపికి, దానికి వత్తాసు పలుకుతున్న ఏబీవీపీ కి చెంప పెట్టు. నకిలీ దేశభక్తి జాతీయత పేరుతో పచ్చి కార్పొరేట్ విధానాలను 10 సంవత్సరాల పాలనా కాలంలో బిజెపి పార్టీ అవలంబించింది. కార్పొరేట్ కంపెనీలకు 25 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపింది. నిత్యవసర సరుకుల ధరలను పెంచింది. దేశ ప్రజల జీవన ప్రమాణాలు తగ్గుతుంటే రామాలయం నిర్మాణం, భారీ విగ్రహాలను నెలకొల్పి ప్రజల మధ్య మతోన్మాదాన్ని, భావోద్వేగాలను రెచ్చగొట్టి వీరి విధానాల పై ఐక్యం కాకుండా కుట్రలు చేసిందని,అంబానీ, ఆదాని ,కార్పొరేట్ కంపెనీలకు దేశ సహజ సంపదను కారు చౌకగా అప్పగించి వారితో ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతోని వేల కోట్ల రూపాయలను అప్పనంగా దండుకుందని ,పంటకు మద్దతు ధర అడిగితే రైతులను కాల్చి చంపింది. నూతన జాతీయ విద్యా విధానం 2020 తో పేద విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఏబీవీపీ కుట్ర చేసి బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జే.ఎన్.యు విద్యార్థి నాయకులను అనేక మందిని అక్రమ కేసులు మోపి జైలుకు పంపింది. అనేక సార్లు ప్రగతిశీల, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల పై భౌతిక దాడులు చేసింది. అయినా ఎక్కడా వెను తిరగకుండా విద్యార్థులు పోరాడారు. ఆర్ఎస్ఎస్, మతోన్మాద బీజేపీ పన్నిన కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలవ డానికి రాజ్యాంగ బద్ద సంస్థలైన ఐటీ, ఈడీ, ఎన్ఐఏ లను ప్రయోగించడం, ప్రతిపక్ష పార్టీల బ్యాంకు ఎకౌంట్ లను నిలిపివేయడం ద్వారా తన ఫాసిస్టు చర్యలను వేగవంతం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి జే.ఎన్.యు విద్యార్థులు తమ ప్రతిష్టాత్మకమైన తీర్పు ద్వారా బిజెపికి చెంప పెట్టు పెట్టారు. గెలిచిన యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ కు అభినందనలు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా విద్యార్థులు బిజెపి పార్టీని ఓడించాలని వారు ఒక ప్రకటనలో పిలుపునిస్తున్నాము.